

గురువారం న్యూఢిల్లీలో ప్రపంచ పాడిపరిశ్రమ సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ తదితరులు

# నేడు తెలంగాణకు అమిత్ షా, రాజ్‌నాథ్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు15:** బిజెపి జాతీయ నేతలైన, కేంద్ర మంత్రులైన అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్‌లు రాష్ట్రానికి రాష్ట్రానికి శుక్రవారం రానున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన ముందుగా ఖరారు అయింది. ఈనెల 17వ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభకు ఆయన హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం రాత్రి 10గంటలకు హైదరాబాద్ నగరానికి రానున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాల సందర్భంగా ఈనెల 17వ తేదిన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బిజెపి తలపెట్టిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 8.45గంటల నుంచి 11.45గంటల వరకు పరేడ్ గ్రౌండ్‌లో ఉంటారు. సభ అనంతరం పరేడ్ గ్రౌండ్ నుంచి టూరిజం ప్లాజాకు బయలుదేని, అక్కడ మోడీ పుట్టిన రోజు సందర్భంగా వికలాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తారు. ఇటీవలే మృతి చెందిన టాలీవుడ్ సీనియర్ నటుడు,కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు సంస్కరణ సభలో పాలుపంచుకునే నిమిత్తం భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ శుక్రవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ పర్యటనలో జూబ్లీహిల్స్‌లోని కృష్ణంరాజు ఇంటికి వెళ్లనున్న రాజ్‌నాథ్... రెబల్‌స్టార్ కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. అనంతరం క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో జరిగే కృష్ణంరాజు సంస్మరణ సభకు ఆయన హాజరుకానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి బయలుదేరనున్న రాజ్‌నాథ్‌సింగ్,మధ్యాహ్నం 2 గంటల సమయంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని కృష్ణంరాజు ఇంటికి చేరుకుని,ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటిస్తారు.




గురువారం న్యూఢిల్లీలో వినూత్న రవాణాపై జరిగిన సదస్సులో కేంద్ర మంత్రి గడ్కరీ, తదితరులు

# వికేంద్రీకరణ తథ్యం

>> న్నారు, ఏ స్వార్ధంతో ఇదంతా చేయిస్తున్నది తెలియనిదా అన్నారు. వీళ్ల దృష్టిలో అమరావతి ఒకటే రాజధాని ఎలా అవుతుందన్నారు. అమరావతికి ఈ పరిస్థితుల్లో రూ.లక్షకోట్లు పెట్టుబడులు ఎలా పెట్టగలమన్నారు. విశాఖ పట్టణంలో కార్యనిర్వాహక రాజధాని పెడదామంటున్నామన్నారు.ఈ నగరంపై తనకు ప్రత్యేకంగా ప్రేమలేదన్నారు. అభివృద్ధి అవకాశమున్న నగరంగా విశాఖ ఉన్నందున మరింతగా తీర్చిదిద్దాలన్న ఆకాంక్ష అన్నారు.రాష్ట్రంలోనే అతి పెద్ద నగరంగా ఉన్న విశాఖకు కేవలం రూ.10వేల కోట్లు పెడితే గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీని వలన ఆర్దికంగా విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. చంద్రబాబు అయిదేళ్ల కాలంలో ఏం చేసారో అడుగుదామన్నారు. ఎవరు చేయలేనిదానిని మనంచేయాలని డ్యాన్స్‌లు, ధర్నాలు చేయిస్తున్నారన్నారు. మన మీద దుర్బుద్ధితో డ్రామా లాడుతుంటే ప్రజలు ఆలోచన చేయాలన్నారు.విశాఖకు బాబు ఏమీ చేయలేదు సరేనను కుందాం, మరి విజయవాడకు చేసిందేమీటో అడుగుదామన్నారు. విజయవాడ నగరాన్ని ఏ స్వార్దం, కుట్రతో అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు.మన ప్రభుత్వం వచ్చిన తరువాత విజయవాడ ప్రాంత అభివృద్ధిపై ఎంత శ్రద్ద పెట్టామన్నారు.వెస్టన్ బైపాస్ నడుస్తోందన్నారు.గన్నవరం చిన్న అవుటుపల్లి నుంఇ గొల్లపూడి వరకు రోడ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 17 కిలో మీటర్ల మేర పనులు పూర్తయ్యాయన్నారు.65శాతం నిధులు ఖర్చు చేసామన్నారు. ఐదేళ్లలో విజయవాడకు ఎందుకు చేయలేక పోయారన్నారు. చంద్రబాబు ఉద్దేశపూర్వకంగా విజయవాడను నిర్లక్ష్యం చేసారన్నారు.అయిదేళ్ల పాటు పూర్తి చేయని విజయవాడలోని ప్లైవోరులను తమ ప్రభుత్వ హయంలో పూర్తి చేసామన్నారు. అధికారంలో ఉండి కుడా కనకదుర్గ ప్లైవోవరు నిర్మాణం పూర్తి అంశాన్ని చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. బందర్‌రోడ్డు మొదటి ప్లైవోవరును అంతే చేసారన్నారు. కనకదుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయకపోగా,40 గుళ్లను చంద్రబాబు కూల్చివేయించాడన్నారు. ఆలయాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.70కోట్లు కేటాయించిందన్నారు.బందర్ రోడ్డులో రెండవ ప్లైవోరు పనులు మన ప్రభుత్వ హయంలోనే ప్రారంభించి రికార్డు స్దాయిలో పూర్తి చేసామన్నారు. కరకట్టపై నివాసముంటూ కట్ట అభివృద్ధిని చంద్రబాటు పట్టించుకోలేదన్నారు, కరకట్టదారిని తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.విజయవాడ గతంలో ప్రకాశం బ్యారేజీ వరద వస్తే కరకట్ట రివైలింగ్ వాల్‌లేక జనం ఇబ్బంది పడేవారన్నారు.తమ ప్రభుత్వం ఈ వాల్ నిర్మించిన తరువాత జనం సంతోషంగా ఉన్నారన్నారు.అధికారంలో ఉండగా కుప్పాన్ని అభివృద్ధి చేయని చంద్రబాబు,ఇప్పుడు రెవెన్యూ డివిజన్ చేయమని లేఖ రాసారన్నారు.నవ రత్నాలు ద్వారా రూ.1.65లక్షల కోట్లు డిబిటి ద్వారా లబ్దిదారులకు అందించామన్నారు.అవినీతికి తావులేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం సాకు చూపి పెత్తందారుల ప్రయోజనాలకు పనిచేసిందన్నారు. విద్యా, వైద్యం. వ్యవసాయ రంగాలతో పాటుగా అభివృద్ధిని,సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు.చంద్రబాబు హయంలో రైతు భరోసా ఎందుకు అమలు కాలేదన్నారు.31 లక్షల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వలేదన్నారు. 21లక్షల మందికి ఇళ్లు ఎందుకు నిర్మించలేదన్నారు. చంద్రబాబు హయంలోను, ఇప్పుడు ఒకే బడ్జెట్ ఉందన్నారు. మరి ఆనిధులన్నింటిని ఏమీ చేసారని ప్రశ్నించారు. చంద్ర బాబు హయంలో ఇన్ని పథకాలు ఎందుకివ్వలేదన్నారు. ఆనాడు దాచుకో, పంచుకో, తినుకో అన్నట్లు చంద్రబాబు పాలన సాగిందన్నారు.అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ది చెందాలన్నదే తన లక్ష్యం తప్పా,ఎటువంటి కోపం లేదన్నారు.అమరావతి శాసనరాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్నా మన్నారు. గుంటూరుకు, విజయవాడ చంద్రబాబు రాజధానిగా చెప్పిన ప్రాంతం ఉందన్నారు.ఆ ప్రాంతంలో కనీస వసతులు లేవన్నారు.అభివృద్ధి చేయాలంటే ఎకరాకు రూ.రెండు కోట్లు అవుతుందని చంద్రబాబు చెప్పారన్నారు.ఆయన అధికారంలో ఉన్నప్పుడు రూ.వేల కోట్లు రాజధాని ప్రాంత అభివృద్ధికని చెప్పి, ఏం చేసారో తెలియదన్నారు.

తమ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్లును అభివృద్ధి చేస్తోందన్నారు.అమరావతి మహా పాదయాత్రను స్పాన్సర్ చేస్తోంది చంద్రబాబునేనన్నారు.పెత్తందారులంతా ఈయాత్రకు వత్తాసు పలుకుతున్నా రన్నారు. బుద్ది వున్న వ్యక్తులు ఎవ్వరు ఇలా చేయరన్నారు.తన స్వార్థం కోసం చంద్రబాబు పెట్రోలు పోసి మరీ ప్రాంతీయ విద్వేషాలు చేస్తున్నారన్నారు.స్వార్ధ రాజకీయాల కోసం ఇంతగా దిగజరాలా అని ప్రశ్నించారు.మన ప్రభుత్వం మనిషి,మనిషికి మంచి జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.తాము ప్రాంతాలన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు. విలేజి క్లినిక్‌లు,డిజిటల్ లైబ్రరీలు అభివృద్ధి చేసామన్నారు.అమరావతిలో బినామీ భూములధరలను పెంచేందుకు మంగళ గిరి, విజయవాడ అభివృద్ధిని అడ్డుకున్నారు.నేను అమరావతిని రాజధానిగా తీసేస్తున్నానే విష ప్రచారం చేస్తున్నారన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:15/09/22

DAY - SINGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 526904
2nd Prize Rs.7000/- 13012
3rd Prize Rs.3500/-
07674 18066 21038 25360 39468
41939 61441 74728 89848 97810
4th Prize Rs.200/-
0372 0811 2804 2838 2960 3515 3707
4567 5855 6129
5th Prize Rs.100/-
0176 0195 0479 0815 0964 3385 5814
6116 6600 8996
6th Prize Rs.50/-
0016 1329 3330 4383 5996 7273 8768
0089 1511 3511 4534 6005 7516 8785
0093 1616 3587 4686 6328 7615 8817
0196 1639 3622 4693 6667 7747 9006
0308 1705 3719 4739 6727 7818 9140
0325 1880 3752 5116 6787 7858 9228
0523 2221 3785 5122 6852 7893 9471
0643 2312 3948 5462 6853 7988 9588
0652 2349 3952 5498 6865 8217 9696
0792 2395 4025 5519 7008 8288 9946
1025 2869 4094 5568 7016 8447
1154 2915 4114 5648 7077 8514
1175 2940 4130 5654 7128 8549
1272 2979 4268 5668 7151 8653
1303 3203 4328 5915 7163 8756

DAY - KUIL SERIES Dr No:152
1st Prize Rs.100000/- 638432
2nd Prize Rs.7000/- 10165
3rd Prize Rs.3500/-
12256 14707 14910 15271 28566
31254 39804 63887 65509 94223
4th Prize Rs.200/-
0080 0541 1524 2025 3041 5322 7829
8475 8993 9047
5th Prize Rs.100/-
0284 1905 3362 4011 4183 5635 6571
8228 8733 8945
6th Prize Rs.50/-
0001 3107 4918 7158 7674 8624 9417
0086 3141 5044 7161 7676 8701 9454
0673 3295 5255 7234 7765 8705 9466
0778 3352 5563 7236 7781 8735 9499
0847 3354 5637 7240 7932 8739 9581
0879 3828 5661 7268 7943 8814 9617
0916 4034 5785 7272 7974 8838 9692
1767 4044 5885 7330 7999 8886 9768
2192 4084 6001 7440 8014 8930 9932
2204 4389 6020 7442 8063 8949 9933
2327 4440 6290 7471 8086 9021
2634 4511 6523 7476 8252 9189
2717 4608 6551 7551 8398 9214
2773 4680 6580 7581 8406 9240
2787 4902 6683 7633 8413 9339

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:15/09/22

DAY - ROSA SERIES Dr No:152
1st Prize Rs.100000/- 185875
2nd Prize Rs.7000/- 21395
3rd Prize Rs.3500/-
00802 02967 39327 45907 53013
67255 77915 80439 86203 88861
4th Prize Rs.200/-
0394 1562 2675 3858 4061 4754 5069
5555 7302 7456
5th Prize Rs.100/-
0019 0532 1174 1202 1287 4282 6903
8616 9549 9940
6th Prize Rs.50/-
0155 1542 3722 5035 6347 8040 9484
0577 1588 4088 5068 6629 8296 9497
0640 2227 4242 5179 6737 8432 9595
0672 2486 4253 5399 7068 8566 9612
0694 2567 4306 5441 7221 8598 9720
0831 2585 4464 5461 7404 8628 9750
0893 2653 4512 5496 7431 8666 9820
0960 2793 4522 5523 7465 8737 9852
1033 2996 4537 5575 7476 8773 9937
1141 3107 4545 5701 7792 8832 9975
1192 3196 4552 5713 7884 8850
1274 3268 4670 5748 7932 9074
1363 3339 4679 5820 7979 9079
1447 3356 4848 5959 8010 9092
1485 3518 4994 6232 8039 9199

DAY - DEER SERIES Dr No:152
1st Prize Rs.100000/- 287126
2nd Prize Rs.7000/- 86000
3rd Prize Rs.3500/-
07659 09335 16748 30706 42487
47812 52636 60604 64039 77371
4th Prize Rs.200/-
1615 1683 2430 3607 4727 5977 6083
7671 8826 8904
5th Prize Rs.100/-
3350 4171 4904 5040 5625 7125 9650
9689 9723 9952
6th Prize Rs.50/-
0149 1592 3346 4879 6038 7097 8951
0176 1631 3446 4938 6073 7177 9035
0219 1672 3573 5011 6079 7196 9284
0627 1756 3643 5123 6209 7236 9353
0641 1778 3808 5155 6213 7321 9417
0958 1839 3925 5233 6295 7469 9467
1065 2092 3977 5365 6527 7619 9480
1171 2130 3999 5451 6599 7704 9490
1184 2385 4206 5533 6713 7834 9697
1187 2530 4209 5562 6719 7933 9805
1242 2639 4225 5619 6759 7981
1268 2939 4378 5698 6793 8352
1398 2950 4406 5888 6794 8782
1488 3305 4407 5897 6888 8792
1549 3324 4677 5938 6956 8907

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:15/09/22

DAY - THANGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 325649
2nd Prize Rs.7000/- 58721
3rd Prize Rs.3500/-
03646 09408 16864 25192 47750
56928 60890 68088 81199 83873
4th Prize Rs.200/-
1930 2596 2968 4412 5991 5997 7102
7356 7631 9886
5th Prize Rs.100/-
0876 3211 3253 4446 6815 7798 7988
9270 9297 9987
6th Prize Rs.50/-
0027 1867 3447 4659 6501 7579 9198
0360 1888 3507 4773 6549 7660 9230
0397 2042 3564 4794 6565 8020 9262
0513 2104 3864 4877 6582 8081 9355
0634 2139 3930 5149 6676 8294 9457
0852 2312 4103 5381 6890 8315 9499
0989 2378 4131 5386 6909 8393 9518
1109 2394 4249 5446 6930 8474 9604
1152 2473 4279 5573 6941 8592 9842
1282 2478 4281 5574 7087 8663 9950
1426 2692 4295 5584 7189 8689
1484 2699 4298 5872 7216 8711
1501 2931 4541 5904 7334 8982
1707 3081 4545 6304 7365 9066
1750 3152 4623 6320 7562 9095

DAY - VAIRAM SERIES Dr No:11
1st Prize Rs.50000/- 247857
2nd Prize Rs.7000/- 75950
3rd Prize Rs.3500/-
20431 29366 36725 38611 62827
69310 76239 80069 80372 94284
4th Prize Rs.200/-
1670 1805 2200 3049 3686 6872 8098
8592 9750 9969
5th Prize Rs.100/-
0291 1829 2809 3110 4149 4815 5642
7499 8627 9833
6th Prize Rs.50/-
0284 1339 3892 5132 6351 7929 9415
0346 1816 3903 5145 6594 7983 9507
0386 1965 4012 5383 6815 7984 9574
0389 2114 4018 5429 6818 8012 9671
0556 2317 4198 5474 6826 8083 9758
0648 2422 4305 5602 6903 8342 9843
0705 2429 4382 5719 7002 8344 9864
0736 2814 4451 5745 7044 8668 9872
0777 2982 4514 5854 7067 8891 9878
0786 3131 4568 5873 7073 8946 9973
0811 3168 4642 6032 7286 9062
0843 3432 4774 6071 7340 9091
1035 3446 4891 6268 7753 9105
1272 3483 4901 6309 7763 9137
1310 3541 5008 6315 7827 9326

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:15/09/22

DAY - NALLANERAM SERIES Dr No:152
1st Prize Rs.50000/- 726802
2nd Prize Rs.7000/- 78288
3rd Prize Rs.3500/-
03501 12601 55352 57200 62462
69499 79226 87643 89357 96202
4th Prize Rs.200/-
1417 2677 3569 5793 6867 8247 8386
9218 9306 9524
5th Prize Rs.100/-
0305 0511 0880 3263 5672 6930 9505
9549 9767 9784
6th Prize Rs.50/-
0014 1135 2563 3744 5548 7437 8989
0083 1352 2584 3796 5952 7480 9134
0260 1388 2589 4445 6117 7599 9284
0314 1562 2612 4483 6126 7798 9335
0562 1597 2741 4551 6184 7861 9377
0611 1681 2861 4691 6428 7864 9379
0621 1730 2931 4929 6649 8049 9476
0622 1739 3018 4935 6690 8060 9483
0744 1805 3117 5082 6727 8096 9923
0764 1897 3233 5094 6903 8098 9925
0824 2037 3258 5131 6951 8257
0965 2043 3497 5195 7160 8261
0971 2063 3541 5249 7212 8410
1087 2086 3576 5275 7298 8648
1114 2438 3697 5445 7375 8817

DAY - MANI SERIES Dr No:11
1st Prize Rs.50000/- 538361
2nd Prize Rs.7000/- 31825
3rd Prize Rs.3500/-
04518 17118 18542 20723 48456
50047 60681 79277 81651 90802
4th Prize Rs.200/-
0300 0395 3971 4179 4509 4964 5506
6465 8441 9462
5th Prize Rs.100/-
1177 1540 1956 2022 5133 5236 6501
7005 7791 8981
6th Prize Rs.50/-
0007 1340 2910 4315 5968 7616 9157
0062 1401 2923 4446 6122 7687 9176
0203 1475 2924 4599 6168 7780 9182
0249 1804 3043 4700 6193 7813 9255
0330 1879 3109 4849 6343 8092 9359
0374 1889 3120 4912 6371 8321 9468
0675 2173 3139 4995 6595 8424 9785
0839 2210 3177 5157 6953 8685 9853
0916 2321 3183 5192 7171 8706 9864
1146 2514 3527 5316 7405 8810 9921
1159 2608 3555 5338 7430 8910
1164 2674 3629 5497 7448 8984
1203 2764 3915 5652 7503 9050
1285 2818 4006 5747 7544 9093
1318 2840 4236 5780 7602 9097

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:15/09/22

DAY - KUMARAN SERIES Dr No:152
1st Prize Rs.50000/- 639280
2nd Prize Rs.7000/- 45152
3rd Prize Rs.3500/-
12861 19750 23349 23437 35242
61506 61733 64564 75704 94099
4th Prize Rs.200/-
0044 0309 1644 1667 1821 2506 3752
3825 7194 7882
5th Prize Rs.100/-
0169 0423 0702 1345 2197 2866 2930
8001 8462 8661
6th Prize Rs.50/-
0007 1451 3173 4559 6129 7684 9052
0025 1610 3428 4562 6131 7724 9114
0045 1694 3478 4623 6181 7744 9255
0051 1714 3562 4782 6280 7822 9257
0314 2046 3611 4817 6635 7857 9276
0752 2051 3640 4909 6657 7964 9430
0794 2091 3904 5024 6669 8067 9724
0812 2234 4014 5112 6807 8269 9865
0823 2364 4021 5662 6979 8291 9916
1022 2404 4127 5697 6982 8336 9978
1190 2408 4330 5721 7282 8345
1196 2473 4381 5765 7303 8380
1279 2886 4395 5926 7326 8571
1287 3082 4431 5952 7332 8752
1337 3131 4502 6046 7472 8996

DAY - VISHNU SERIES Dr No:152
1st Prize Rs.50000/- 336413
2nd Prize Rs.7000/- 53598
3rd Prize Rs.3500/-
10401 19257 29113 44845 47540
60414 76471 85566 97986 99048
4th Prize Rs.200/-
3682 3715 3964 4978 5092 5830 7319
7878 8447 8767
5th Prize Rs.100/-
0933 2432 3253 4855 5737 6042 7767
7936 8318 8322
6th Prize Rs.50/-
0016 1250 2961 4624 5954 7703 9243
0062 1299 2992 4629 6141 7786 9276
0101 1448 3049 4641 6172 7845 9505
0118 1556 3133 4915 6214 7877 9507
0382 1705 3173 4972 6315 7918 9567
0432 1845 3210 5283 6513 8006 9694
0723 1867 3350 5396 6682 8047 9702
0756 1934 3418 5421 6707 8078 9733
0770 2056 3752 5440 7055 8108 9776
0807 2215 3844 5555 7082 8114 9991
0858 2476 4066 5719 7106 8215
0944 2494 4189 5754 7461 8327
1053 2543 4239 5789 7515 8604
1131 2802 4320 5899 7547 9017
1196 2927 4555 5900 7697 9118

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:15/09/22

SWARNALAXMI SERIES Dr No:152
1st Prize Rs.50000/- 952404
2nd Prize Rs.7000/- 74716
3rd Prize Rs.3500/-
17538 28935 39386 41138 41715
52977 63470 74326 85606 96724
4th Prize Rs.200/-
0036 0553 0785 2069 2681 4630 5029
5944 5957 8283
5th Prize Rs.100/-
0259 4099 4291 4903 5388 5588 6023
7002 9163 9448
6th Prize Rs.50/-
0097 1460 2519 3793 5528 7160 8948
0157 1577 2543 3831 5552 7171 9021
0165 1728 2618 3876 5690 7258 9084
0577 1867 2634 3969 6050 7296 9254
0612 1872 2644 4237 6173 7443 9490
0648 2020 2671 4239 6241 7459 9512
0732 2122 2684 4565 6258 7479 9721
0780 2174 2828 4870 6311 7513 9750
0948 2229 2950 4958 6556 7592 9842
1079 2299 2988 4986 6619 7595 9937
1241 2333 3044 5133 6761 7616
1365 2376 3061 5144 6816 7669
1375 2427 3184 5180 6892 8417
1434 2449 3257 5190 6917 8437
1455 2491 3349 5251 7139 8874

DAY - LION SERIES Dr No:11
1st Prize Rs.50000/- 173956
2nd Prize Rs.7000/- 62382
3rd Prize Rs.3500/-
16467 27529 27894 38749 49649
51756 62936 73721 84276 95459
4th Prize Rs.200/-
0220 1572 3213 3568 4830 5052 6126
6623 7363 8760
5th Prize Rs.100/-
0681 1286 2649 2978 4826 5522 7029
7115 7766 8572
6th Prize Rs.50/-
0202 1122 2365 4023 5292 7118 8866
0282 1158 2470 4061 5574 7158 9117
0296 1322 2554 4204 5657 7182 9283
0376 1328 2624 4260 5665 7256 9336
0378 1338 2637 4342 5821 7316 9540
0440 1372 2685 4525 5826 7322 9625
0506 1521 2759 4626 6103 7660 9646
0511 1555 2939 4805 6113 7856 9667
0518 1577 3004 4819 6192 7951 9853
0786 1620 3217 4849 6224 7966 9861
0888 1718 3435 4932 6225 8098
0915 1843 3642 5050 6286 8137
0947 1902 3797 5063 6705 8439
0986 1973 3972 5239 6759 8449
1119 2248 3999 5291 6918 8812

# తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు15:** టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబడ్కేర్ పేరును పెట్టాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయ భవనమైన సెక్రటేరియట్‌కు భారత సామాజిక దార్శనికుడు మహామేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం భారత దేశానికి ఆదర్శమని,భారత ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక,సాంస్కృతిక రంగాల్లో సబ్బండ వర్గాలను సమున్నత స్థాయిలో నిలుపుతూ కొనసాగిస్తున్న స్వయం పాలన రాష్ట్రం ఏర్పాటైన అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలవడం వెనుక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహాశయుని ఆశయాలు ఇమిడి వున్నవని తెలిపారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దార్శనికతతో రాజ్యాంగంలో ఆర్టికల్ 3 పొందుపరచడం ద్వారా మాత్రమే తెలంగాణ నేడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,మహిళా వర్గాలతో పాటు పేదలైన అగ్రకులాల ప్రజలకు కూడా మానవీయ పాలన అందిస్తున్న తెలంగాణ పభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తున్నదన్నారు.

అంబేద్కర్ మహానుభావుడు కలలుగన్న భారతదేశంలో భిన్నత్వంతో కూడిన ప్రత్యేక ప్రజాస్వామిక లక్షణం ఉన్నదని, ఫెడరల్ స్ఫూర్తిని అమలు చేయడం ద్వారా మాత్రమే అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించబడుతాయనే అంబేద్కర్ స్ఫూర్తి మమ్మల్ని నడిపిస్తున్నదన్నారు. భారత దేశ ప్రజలు కుల,మత,లింగ,ప్రాంతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు సమానంగా గౌరవించబడి, అందరికీ సమాన అవకాశాలు కల్పించబడడమే నిజమైన భారతీయత అని పేర్కొన్నారు.

భారత నూతన పార్లమెంట్ భవనానికి కూడా డాక్టర్ అంబేద్కర్ పేరును పెట్టాలని ఏదో ఆశామాషీకి కోరుకున్నది కాదని, భారత దేశ గౌరవం మరింతగా ఇనుమడించబడాలంటే,భారత సామాజిక తాత్వికుడు రాజ్యాంగ నిర్మాత పేరును మించిన పేరులేదనే విషయాన్ని ఇటీవలే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించుకున్నామన్నారు. అందుకు సంబంధించిన తీర్మానాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. ఇదే విషయమై నేను భారత ప్రధానికి త్వరలో స్వయంగా లెటర్ కూడా రాసి పంపుతానని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును పెట్టాలని నేనను మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలియజేశారు. పత్రికా విడుదల సందర్భంగా సిఎం కెసిఆర్ చివరలో జైభీం, జై తెలంగాణ,జై భారత్ అని పేర్కొన్నారు.

**కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు ఖరారు... ఉత్తర్వులు జారీ**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును పెట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సచివాలయానికి అంబేద్కర్ పేరును ఖరారు చేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంగా నామకరణం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.



## డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి రాజీనామా

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి తన పదవికి రాజీనామా చేసారు.ఆయన రాజీనామా పత్రాన్ని స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు అందించారు.వెంటనే ఆ రాజీనామాను స్పీకరు ఆమోదించారు.సోమవారం డిప్యూటీ స్పీకరు పదవికి ఎన్నికజరిగే అవకాశంఉంది. ప్రభుత్వం కోన రఘుపతికి ఒక కీలక పదవిని ఇవ్వనున్నట్లు సమాచారం.

# రద్దుచేయండి

>> కోర్టులో పిటిషన్‌దాఖలుచేసింది. ఈపిటిషన్‌లో జనార్ధన్‌రెడ్డికి సంబందించి సిబిఐ అధికారులు సంచలన ఆరోపణలుచేసారు. ఈకేసులో ఆయన సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించిన సిబిఐ మొత్తంకేసునే ఆయన పక్కదోవపట్టిస్తున్నట్లు కోర్టుకు వివరించారు. పదేపదే డిశ్చార్జి పిటిషన్లు దాఖలుచేస్తున్న నిందితులు కేసు విచారణముందుకు సాగకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం బళ్లారిలో ఉంటున్న జనార్ధన్‌రెడ్డిని అక్కడినుంచి బయటకు పంపించాలనికూడా సిబిఐ అధికారులు సుప్రీంకోర్టును కోరారు.

# సభలో చర్చకు రెడీ

>> న్నారు. ప్రతి పక్ష సభ్యులు ఉన్నది 17 మంది మాత్రమేనన్నారు.తాము 150 మంది ఉన్నామన్నారు.టీడీపీ సభ్యులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తమ సభ్యులు కుడా అదే చేస్తారని చెప్పారు.మీ నాయకుడిని సభకు రమ్మన్నండన్నారు.బీఏసీ అధికార, ప్రతిపక్ష నాయకుల కుటుంబ సభ్యుల మీద వ్యక్తిగత ఆరోపణలపై కుడా సమావేశంలో చర్చ జరిగింది.ముఖ్యయమంత్రిని జగన్ అంటూ ఏకవచనం చేస్తూ మర్యాదలేకుండా సంబోధిస్తున్నారన్నారని సమావేశం ప్రభుత్వ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రస్తావించారు.ఈ వివాదం ప్రారంభమైందని అచ్చెన్న నాయుడు వివరించబోగా ఒక్కసారిగా బిఏసీ సభ్యులు మంత్రులు జోగిరమేష్ దేనికైనా టీడీపీ సభ్యులే కారణమన్నారు.ఈ సందర్భంలో మీరెలా ప్రవర్తిస్తే అందుకు తీవ్రరీతిలో మా వాళ్ళ నుంచి కౌంటర్ ఉంటుందని,సభా సంప్రదాయాలకు గౌరవం ఇవ్వాలని సీఎం జగన్ అచ్చెన్నాయుడి వ్యాఖ్యానించారు.

# సభ్యుల సస్పెన్షన్

>> మారిపోయారని ఆరోపించారు.అధికార పార్టీ ఎంఎల్ఏ జోగారావు సైతం టిడిపి సభ్యులు అహంకారంతో వ్యవహరిస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతిపేరిట మోసం చంద్రబాబేనని మంత్రి నాగార్జున ఆరోపించారు.దళితులను మోసగించిన ఘనత టిడిపి దన్నారు.సభను అడ్డు కోవాలని టిడిపి సభ్యుల ప్రయత్నమని వారిపై చర్యలు తీసుకోవాలని జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.అనంతర పరిణామాల్లో సభ్యులు నిశ్శబ్దంగా ఉండాలని రూలింగ్ ఇచ్చిన స్పీకరు తమ్మినేని సీతారామ్ ఇటీవల మరణించిన పూర్వపు శాసనసభ్యులు శత్రుజర్ల చంద్రశేఖరరాజు,బొజ్జల గోపాలకృష్ణారెడ్డి,పులపర్తి నారాయణమూర్తి,జేఆర్ పుష్పరాజ్, నల్లమిల్లి మూలారెడ్డిలకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు,సభకు ఇందుకు ఆమోదం తెలిపింది.దివంగతుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించింది.పాలనా వికేంద్రీకరణపై జరిగిన స్వల్పకాలిక చర్చను ప్రారంభించిన తిరుపతి శాసనసభ్యుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్దను ప్రజలకు చేరువ చేసిన ఘనత సీఎం జగన్‌దన్నారు.గ్రామసచివాలయ వ్యవస్దతోను,జిల్లాల విభజనతోను పాలన ప్రజలకు దగ్గరైందన్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పాటు ముదావహం అన్నారు.

రాయలసీమ ప్రజలు రాష్ట్ర విభజన సందర్భంలో చేసిన త్యాగాలను వివరించారు. చెన్నయితో కలిసివుంటే రాయలసీమకు అభివృద్ధి చెందే పరిస్దితులున్నా,ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మొగ్గు చూపిందన్నారు.ఏపీ ఏర్పడినప్పుడు రాజధానిని త్యాగం చేసిందన్నారు. రాష్ట్రంలో ఓ కులానికికో,మతానికో వ్యతిరేకంగా సీఎం జగన్ మూడు రాజధానుల ఏర్పాటు అనడం లేదని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు.40 దేవాలయాలను కూల్చిన ఘనుడు చంద్రబాబు అన్నారు.ఇప్పుడు దేవుడి గురించి మాట్లాడుతున్నాడన్నారు. అమరావతిలో ధనికులే ఉండాలా,పేదలు ఉండకూడదా అని ప్రశ్నించారు. రాఘువేంద్రరావు, చలసాని అశ్వనిదత్‌లకు అడిగిన చోట్ల భూములు ఇచ్చారన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అమరావతి ఇన్‌సైడ్ ట్రేండింగ్‌లో పయ్యావుల కేశవ్ భూములు కొన్నది నిజం కాదా అన్నారు. ఇన్‌సైడ్ ట్రెండింగ్‌లో జరిగిన అక్రమాల వివరాలన్ని తమ వద్దనున్నాయన్నారు.అమరావతి రాజధాని ఉండదని ఎవ్వరన్నారని మాజీ వ్యవసాయ మంత్రి కురసాల కన్నబాబు ప్రశ్నించారు. శాసన రాజధానిగా అమరావతి ఉంటుందన్నారు.నారా హమారా,అమరావతి హమారా అంటూ పాదయాత్రలో నినాదాలు చేస్తున్నారన్నారు. అంటే అది రాజకీయ ప్రయోజనాల కోసం కాదా అని ప్రశ్నించారు.ఈ చర్చలో చివరిగా సిఎం జగన్ పాల్గొన్నారు. నేటి సభకు అంతరాయం కలిగిస్తున్నారనే అంశంపై ఆర్ధిక మంత్రి బుగ్గనరాజేంద్రనాద్ ప్రతిపాదనను అనుసరించి 16మంది తెలుగుదేశం సభ్యులను సభనుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు. టిడిపి సభ్యులు అశోక్‌బాబు,అచ్చెన్నాయుడు,ఆదిరెడ్డి భవానీ,గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, వెంకటరెడ్డి,సీవీ జోగేశ్వరరావు, పయ్యావుల్ కేశవ్,గద్దె రామ్మోహనరావు, రామకృష్ణబాబు, నిమ్మల రామా నాయుడు, మంచల రామరాజు, గొట్టిపాటి రవికుమార్,ఏలూరి సాంబశివరావు,అనగాని సత్యప్రసాద్,బాల వీరాంజనేయ స్వామి తదితరులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేసారు. తొలి రోజు సమావేశంలో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.ఎస్సీ విద్యాంశాలపై ప్రశ్నకు వివరణిస్తున్న సందర్భంలో మంత్రి నాగార్జునపై టిడిపి సభ్యుడు బాల వీరాంజనేయ స్వామి విమర్శలు చేయడంతో మంత్రి నాగార్జున ఘాటుగా విరుచుకుని పడ్డారు.ఈ విషయాన్ని బాల వీరాంజనేయ స్వామి స్పీకరుకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంలో కొంత గందరగోళం చోటు చేసుకుంది. స్పీకరు తమ్మినేని పుటేజీ చూసి చర్యలు తీసుకుంటానడంతో గొడవ అప్పటికి సద్దుమణిగింది.సభలో టిడిపి సభ్యుల వ్యవహార సరళిపై స్పీకరు తమ్మినేని పలు మార్లు మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

**16-9-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తర
షష్ఠి మ.12-53; కృత్తి ఉ.11-40
వర్జ్యం తె.4-53 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృధా సంచారం చేస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** శుభ వార్తలు వింటారు. రుణాలు తీరుస్తారు. వాహన యోగం.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులు పూర్తి. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**సింహం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల జాగ్రత్త.

**కన్య:** ధార్మిక చింతన అలవడుతుంది. అనుకున్న పనులు ఆలస్యంగా పూర్తి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఉద్యోగస్తులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.చర్చలు వాయిదా.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండండి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**మీనం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ది ఘోస్ట్' ఫస్ట్ సింగిల్ 'వేగం' రెడీ

కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు భారీ యాక్షన్ థ్రిల్లర్ ది ఘోస్ట్... థియేట్రికల్ ట్రైలర్‌కు అన్ని వర్గాల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈసినిమాలో భారీ యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్స్ ఇతర అంశాలు ఆకర్షణగా ఉండబోతున్నాయి.. ఇపుడు ఈచిత్రం ఆడియో ప్రమోషన్స్‌కు సమయం ఆసన్నమైంది.. ఈసినిమా ఫస్ట్ సింగిల్ 'వేగం' సెప్టెంబర్ 16న విడుదల కానుంది.. ఇది ఒక రొమాంటిక్ సాంగ్‌గా ఉండబోతోంది.. భరత్, సౌరభ్ ద్వయం ఈ పాటను స్కోర్ చేశారు..సాంగ్ రిలీజ్ పోస్టర్‌లో నాగార్జున ,సోనాల్ చౌహాన్ క్రూయిజ్‌లో కలిసి సమయాన్ని ఆస్వాదించటాన్ని చూడవచ్చు. హీరో హీరోయిన్‌ను ప్రేమగా దగ్గరగా తీసుకుని చెంపపై ప్రేమగా ముద్దాడుతుండగా, ఆమె అతని కౌగిలి ముద్దులోని వెచ్చదనాన్ని అనుభవిస్తున్నట్టు పోస్టర్ లవ్లీగా ఉంది.. సోనాల్ గ్లామరస్ అవుట్‌ఫిట్‌లో ఆకట్టుకుంది.. నారాయణదాస్‌నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామోహ్మహనరావు , శరత్ మరార్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 5న ఈచిత్రం థియేటర్లలోకి రాబోతోంది..



# ప్రేక్షకులు మళ్లీమళ్లీ చూస్తారు..

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ప్రేమకథగా వస్తున్న చిత్రం ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి.. సెప్టెంబర్ 16న ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది.. ఈచిత్రంలో సుధీర్‌బాబుకు జోడీగా డాజ్లింగ్ బ్యూటీ కృతిశెట్టి కన్పించనుంది.. నిర్మాతలు బి.మహేంద్రబాబు, కిరణ్ బళ్లపల్లి బెంచ్‌మార్క్, స్టూడియోస్‌పై మైత్రీ మూవీ మేకర్సతో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గాజులపల్లె సుధీర్‌బాబు సమర్పిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హీరోలు నాగచైతన్య, అడవి శేష్, సిద్ధు జొన్నల గడ్డ,




దర్శకుడు హరీశ్‌శంకర్, అనిల్ రావపూడి, రాహుల్ సాంకృత్యన్,వెంకీ కుడుముల, అవస రాల శ్రీనివాస్, నటులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ,ఈ కథ విన్న వెంటనే నచ్చేసిందన్నారు. ఇందులో ఒక ఫిల్మ్‌డైరెక్టర్‌గా చేస్తున్నానని అన్నారు. ప్రతి డైరెక్టర్‌కు ఒక టేసస్ట ఉంటుందని, దాన్ని తిక్క అని కూడ అనొచ్చుఅన్నారు. ఈచిత్రంలో నా పాత్ర ఎంత ముఖ్యమో కృతిశెట్టి పాత్ర కూడ అంతే ముఖ్యంగా ఉంటుందన్నారు. అందరూ ఈసినిమాకు కనెక్ట్ అవుతారని అన్నారు.. ఇంద్రగంటి గారితో ఇది మూడో సినిమా అన్నారు. ఆయన అన్నీ జోనర్స్ చేశారన్నారు. కృతిశెట్టి ఈసినిమా తర్వాత తన స్థానం మరింత సుస్థిరం చేసుకుంటుందన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. వివేక్ సాగర్ మంచి సంగీతం అందించారని అన్నారు. నాగచైతన్య మాట్లాడుతూ, ఇంద్రగంటిగారితో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ట్రైలర్ చాలా నచ్చిందన్నారు. సుధీర్ ఆల్‌రౌండర్ అని అన్నారు.. ఈచిత్రంపెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో మోహనకృష్ణ ఇంద్రగంటి, పీజీ విందా, వివేక్‌సాగర్, శ్రీకాంత్ అయ్యంగార్,గేయరచయిత రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్, జ్ఞానసాగర్, సుబ్రహ్మణ్య, ఆర్ట్ డైరెక్టర్ సాహి సురేష్ తదితరులు మాట్లాడారు.

# అక్టోబర్‌లో రాబోతున్న 'రారాజు'



కెజిఎఫ్‌తో పాన్‌ఇండియా స్టార్ హీరోగా పేరు తెచ్చుకుని సంచలన రికార్డులను క్రియేట్ చేస్తున్న రాక్‌స్టార్ యష్ హీరో గా నటించిన చిత్రం రారాజు.. ఈచిత్రాన్ని పద్మావతి పిక్చర్స సంస్థ తెలుగు రాష్ట్రాలో భారీఎత్తున రిలీజ్ చేయబోతోంది.. అన్ని కార్య క్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని అక్టోబర్ లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈసంద్భంగా నిర్మాత విఎస్ సుబ్బారావు మాట్లాడారు.. రాక్ స్టార్ యష్ ఆయన సతీమణి రాధిక పండిట్ హీరోహీరో యిన్లుగా నటించిన ఈచిత్రం కన్నడలో పెద్ద సక్సెస్ అయ్యింది.. ఈచిత్రాన్ని తెలుగులో రారాజు పేరుతో అక్టోబర్ లో విడుదల చేస్తున్నారు. తప్పకుండా ఈసినిమా ఆడియెన్స్ అందరినీ మెప్పింస్తుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో ఇంకా కిక్ శ్యామ్, సీత, రవిశంకర్ నటిస్తున్నారు.

# 'దొంగలున్నారు జాగ్రత్త'

డి.సురేష్‌బాబు సురేష్‌ప్రొడక్షన్స్, సునీత తాటి గురు ఫిలింస్ సంయుక్త నిర్మాణంలో రాబోతున్న చిత్రం దొంగలున్నారు జాగ్రత్త.. యువహీరో శ్రీసింహ కోడూరి ప్రధాన కథానాయకుడు. ఈ చిత్రానికి సతీష్ త్రిపుర దర్శకత్వం వహిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్



23న థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా ట్రైలర్‌ను విడుదలచేశారు.. శ్రీసింహ మాట్లాడుతూ, తన కెరీర్‌లో ఆరంభంలోనే ఇలాంటి గొప్ప కాన్సెప్ట్ వచ్చినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగులో ఇలాంటి సినిమా ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని అన్నారు. సతీష్‌గారు అద్భుతంగా రాసి తీశారన్నారు. సెప్టెంబర్ 23న విడుదల అవుతుందన్నారు.. కాలభైరవ, సునీత తాటి, సతీష్‌త్రిపుర, ప్రీతి అస్రాణి, శ్రీకాంత్ అయ్యంగార్, డిఓపి యశ్వంత్.సి, ఆర్ట్ డైరెక్టర్ గాంధీ నడికుడికర్ తదితరులు మాట్లాడారు.





# టైటిల్ సాంగ్ రిలీజ్




హీరో నాగశౌర్య, అనీష్ ఆర్.కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కృష్ణ వ్రింద విహారి' ..ఈ చిత్రంలో రెండు విభిన్న షేడ్స్ ఉనన పాత్రలో ఆయన కన్పించనున్నారు. బ్రాహ్మణ కుర్రాడిలా , ఉద్యోగం మీద నగరానికి వచ్చిన తర్వాత అర్బన్ కుర్రాడిలా అలరించనున్నారు.. ట్రైలర్‌లో తన నటనతో అదరగొట్టారాయన.. తాజాగా టైటిల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ పాటలో నాగశౌర్య ఒక ఇరకాట పరిస్థితలో చిక్కుకున్నట్టు కన్పిస్తోంది. అతని ప్రేమలో సమస్యతో పాటు కుటుంబంతో కూడ చిక్కొచ్చింది. అంతేకాకుండా వెన్నెల కిశోర్ కోమా నుంచి మేల్కొల పటానికి ఎదురుచూస్తున్నారు నాగశౌర్య.. దర్శకుడు అనీష్ కృష్ణ అండ్ టీం ఈ సాంగ్‌ను హిలేరియస్‌గా ప్రమోట్ చేశారు. మహతిస్వర సాగర్ సంగీతం అందించారు.. ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషాముల్పూరి నిర్మించి ఈచిత్రంతో షిర్లీ సెటియా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. శౌర్య తల్లిగా అలనాటి నటి రాధిక శరత్ కుమార్ నటించారు. శంకర్ ప్రసాద్ మూల్పూరి సమర్పిస్తున్న ఈచిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'శ్రీరంగనాయక'



నేటి యువతకు శ్రీమహావిష్ణు మహత్యం తెలియజేసే ఉద్దేశ్యంతో రూపొందిన భక్తిరస చిత్రం శ్రీరంగనాయక.. గోవిందరాజ్ విష్ణు ఫిల్మ్స్ బ్యానర్‌పై రామావత్ మంగమ్మ నిర్మిస్తున్నారు.. దుందిగల్ వినయ్‌రాజ్ శ్రీమహావిష్ణు పాత్రలో నటించారు.. నంది వెంకట్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. భక్తుడి పాత్రలో రంగాబాషా, లంకెల అశోక్‌రెడ్డి, సంద్రాల లక్ష్మి, పరవాడ సత్యమోహన్, నిహారిక చౌదరి, తన్నీరు నాగేశ్వరరావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.. డ్రమ్స్ రాము సంగీతం అందిస్తున్నారు.. ఆడియో, ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 23న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. కార్యక్రమంలో ఎవి కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామలింగం, నటుడు కుప్పిలి శ్రీనివాస్, గబ్బర్‌సింగ్ సాయి, బుచ్చిరెడ్డి , వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాక్డ్ మూవీ: కిరణ్ అబ్బవరం



యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'నేనుమీకు బాగా కావాల్సిన వాడిని' కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యంగ్ సెన్సేషన్ హీరో కిరణ్ అబ్బవరం, సంజన ఆనంద్, సిద్ధార్థ్ మీనన్, ఎస్వీకృష్ణారెడ్డి, బాబా భాస్కర్ తదితరులు నటించారు.. శ్రీధర్ గాదె దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. కోడిరామకృష్ణ కుమార్తె కోడె దివ్యదీప్తి నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 16న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మీడియాతో మాట్లాడారు . ఆయన మాల్లోనే.. దివంగత దర్శకుడు కోడిరామకృష్ణగారు అంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాలు చూసి పెరిగాను.. ఆయనతో పనిచేఏ అవకాశం దొరక్కపోయినా ఆయన కూతురు దివ్యదీప్తి గారితో పని చేయటం ఆనందంగా ఉంది..

**మన అందరి ఇంట్లో జరిగే కథలా ఉంటుంది:**

కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో తెరకెక్కిన ఈచిత్రంలో అండర్ కరెంట్‌గా ఒక ఇంపార్టెంట్ పాయింట్‌ను డిస్కస్ చేశాం.. ఎస్వీకృష్ణారెడిడగారిపాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.. ఇందులో తండ్రి కూతుళ్ల ఎమోసన్స్ఆడియెన్స్‌కు కనెక్ట్ అవుతాయి. అందరూ కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. హీరోగా సెటిల్ అవుతున్న టైంలో ఇలాంటి కథ నా కెరీర్‌కు చాలా బూస్టప్ ఇస్తుంది.. ఇందులో రెండు షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నాను.. అయితే ఇప్పటి వరకు హీరోయిన్‌కు కూడ మంచి ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ దొరికింది.. ఈ సినిమా కథ డిమాండ్‌ను బట్టి డైలాగ్ వెర్షన్‌ను నేనే రాశాను.. ఇందులో నాది బాబాభాస్కర్‌ల ట్రాక్ చాలా బాగుంటుంది. నిర్మాత కోడి దివ్యదీప్తి గారి సహకారం వలన ఈసినిమా అనుకున్న దానికంటే బాగా వచ్చింది. గీతా ఆర్ట్స్‌లో వినరో విష్ణు భాగ్యం , మైత్రీ మూవీ మేకర్స్‌లో మీటర్ ఈ రెండు సినిమాలు షూటింగ్ పూర్తిచేసుకున్నాయి. ఎఎం రత్నం బ్యానర్‌లోని రూల్స్ రంజన్ సినిమా 40శాతం షూటింగ్ పూర్తయింది.. ఇవి కాకుండా ఈచిత్ర దర్శకుడు శ్రీధర్‌గాదెతో త్వరలో మరో చిత్రం చేసే అవకాశం ఉంది.

# 'స్వాతిముత్యం' టీజర్ ట్రైలర్

గణేష్ హీరోగా ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. వర్ష బొల్లమ్మ ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. లక్ష్మణ్ కె. కృష్ణ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా హీరో





గణేష్ పుట్టిన రోజు సందర్భంగా టీజర్ ట్రైలర్ పేరుతో ఓ సంక్షిప్త ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. దాదాపు నలభై క్షణాలపాటు సాగే ఈ దృశ్యమాలిక ఆద్యంతం సరదాగా సాగుతూ వినోదాన్ని పంచుతోంది.. మన బాలూ.. ఏం చేసాడో కొంచె నీకర్ధమయ్యేలా చెబుతాను.. వంటి సంభాషణలు నాయిక, నాయికల మధ్య విన్పిస్తాయి. రావు రమేష్, వెన్నెల కిషోర్ కూడ ఇందులో చిత్రానుసారం కన్పిస్తారు. చిత్రం థియేట్రికల్ ట్రైలర్ త్వరలోనే విడుదల అన్న ప్రకటనతో పాటు, దసరా శుభాకాంక్షలతో ప్రేక్షకుల ముందుకు స్వాతిముత్యం అక్టోబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రచారం చిత్రంలో ఈ విషయాన్ని గమనించవచ్చు. ఇతర పాత్రల్లో సీనియర్ నటుడు నరేష్, రావు రమేష్, సుబ్బరాజు, వెన్నెల కిశోర్, సప్తగిరి, హర్షవర్ధన్, పమ్మి సాయి, గోపరాజు రమణ, శివ నారాయణ, ప్రగతి , సురేఖావాణి, సునయన, దివ్య శ్రీపాద నటిస్తున్నారు.

# 'అధర్వ' ఫస్ట్‌లుక్..



యంగ్ హీరో కార్తీక్ రాజు ప్రధాన పాత్రలో పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం అధర్వ.. క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్‌ను టచ్‌చేస్తూ రాబోతున్న ఈచిత్రమిది. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలను చేపట్టారు.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. విజయ ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్‌గా వ్యవహరిస్తున్నారు.తాజాగా ఈ మూవీ నుంచి హీరోకు సంబంధించిన యాక్షన్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్‌లుక్‌లో హీరో యాక్షన్‌లోకి దిగినట్టు తెలుస్తోంది.. ఇందులో హీరో కార్తీక్ రాజు పవర్‌ఫుల్ రోల్ పోషించినట్టు తెలు స్తోంది.. శ్రీచరణ్ పాకాల ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఈ సినిమాకు చరణ్ మాధవనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. ఈచిత్రంలో సిమ్రాన్ చౌదరి, ఐరా, అరవింద్ కృష్ణ, కబీర్ సింగ్, దుహాన్, కల్పిక గణేష్, గగన్ విహారి, రామ్ మిట్ట కంటి, కిరణ్ మచ్చ, మరిముత్తు, ఆనంద్, విజయరామరాజు నటించారు.

# లెహరాయి..టీజర్



నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పణలో ఎస్ఎల్ఎల్ మూవీస్ నిర్మాణ సంస్థలో హీరో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం లెహరాయి.. గగన్‌విహారి, రావు రమేష్, నరేష్, ఆలీ తదితరులు నటించారు. రామకృష్ణ పరమహంసను దర్శకుడిగా పరిచయంచేస్తూ మద్దిరెడ్డి శ్రీనివాస్ నిర్మిస్తున్నారు.. అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ చిత్రం టీజర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు వశిష్ట చేతులమీదుగా టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం వశిష్ట మాట్లాడారు.. నిర్మాత వేణుగోపాల్‌గారి జడ్జిమెంట్ కరెక్టుగా ఉంటుందని, ఆయన కొత్తవారిని ఎంకరేజ్ చేయటంలో ముందుంటారని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈచిత్రం మంచి బిగ్ హిట్ అవ్వాలని అన్నారు. చిత్ర నిర్మాత మద్దిరెడ్డి శ్రీనివాస్, దర్శకుడు రామకృష్ణ పరమహంస, సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ, హీరో రంజిత్, నంటి సంధ్య జనక్ తదితరులు మాట్లాడారు.

# చర్మానికీ.. డీటాక్సింగ్ !

**ఇప్పుడు స్కిన్ కేర్ రొటీన్ సాధారణమైపోయింది. ఒకదాని తర్వాత ఒకటి బోలెడు ఉత్పత్తులు రాస్తున్నా ఒక్కోసారి ఏదో ఒక సమస్య! అని దూరమవ్వాలంటే చర్మానికీ డీటాక్సింగ్ కావాలంటున్నారు నిపుణులు.**

దీన్నే స్కిన్ ఫాస్టింగ్‌గా కూడా చెప్పొచ్చు. పూజ, డైటింగ్ పేరుతో అప్పుడప్పుడూ ఉపవాసం ఉంటాం కదా! చర్మం విషయంలోనూ అదే చెయ్యాలి. అంటే ముఖం కడిగాక కొద్ది గంటలపాటు దానికి ఏ ఉత్పత్తీ రాయకుండా అలా వదిలేయడమన్న మాట. దీంతో స్కిన్‌కి తనను తాను రిపేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

- చర్మ సమస్య అనుకోండి.. ఏం చేస్తాం? స్నేహితుల సలహా అడుగుతాం, అవునా!



సలహా తీసుకున్నారు సరే. కానీ.. ఇద్దరిదీ ఒకే చర్మతీరు కాకపోతే? సమస్య తగ్గకపోగా పెద్దదవొచ్చు. ఈ విధానంలో చర్మం ఊపిరి పీల్చుకున్నట్లుగా అవడమే కాదు సహజ నూనెలు ఉత్పత్తి చేస్తుంది. దీంతో మీ చర్మతీరేదో తెలుస్తుంది. దానికి అనుగుణంగా తీసుకునే చర్యలు లాభిస్తాయి.

- మీరు వాడే ఉత్పత్తులు సరిగా పనిచేస్తున్నాయో లేదో తెలుసుకోవడానికీ ఇది ఉత్తమ మార్గం. స్కిన్ ఫాస్టింగ్ తర్వాతా చర్మం ఆరోగ్యంగా కనిపిస్తోందంటే ఆ ఉత్పత్తులను కొనసాగించొచ్చు. లేదంటే మారు్చకోవచ్చు.
- బాగా పొడి, సున్నిత చర్మం, యాక్నే వంటి సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని ప్రయత్నించకపోవడమే మంచిది. వాళ్ల క్రీములను తప్పనిసరిగా కొనసాగించాలి. ఈ పద్ధతిని రాత్రిపూట లేదా ఇంట్లో ఉన్న సమయంలోనే పాటించాలి. సన్‌స్క్రీన్ వంటివి లేకుండా ఎండలోకి వెళితే చర్మం దెబ్బతింటుంది. ❑

# సవాళ్లు ఎన్నైనా ముందుకే పయనం..



ఆధునిక మహిళలు ఆవకాయపచ్చడి పెట్టడం నుంచి అంతరిక్షంలో విహరించే స్థాయికి ఎది గారు. యుద్ధ విమానా లను నడపడం దగ్గర నుంచి క్యాబ్ డ్రైవర్ల వరకు తమకు అన్ని సాధ్యమే నని నిరూపిస్తున్నారు. ఇక మహిళా ఐపిఎస్, ఐఎఎస్‌లకు కొదువ లేదు. పోలీసు ఉన్నతాధికారులుగా స్త్రీలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, సక్సెస్ కెరటం ఎగుం వేస్తున్నారు. వీరిలో అంజూయాదవ్ ఒకరు. శ్రీకాళహస్తి టౌన్ సిఐగా పనిచేస్తున్న వీరు విధి నిర్వహణలో తన సత్తా చాటుతూ, అవినీతిపరుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టి, ఔరా అనిపిస్తూ, నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు.

ప్రత్యేకంగా శ్రీకాళహస్తి ఆలయంలో దశాబ్దాలుగా పేరుకునిపోయిన దళారుల ఆటల్ని కట్టిపడేశారు. ఆలయం బయట వ్యాపారులు భక్తులను దోచుకునేవిధానాన్ని అరికట్టారు. ఇదంతా కేవలం రెండునెలల్లోనే అంజూయాదవ్ చేసి చూపించడం విశేషం. ఈ విజయం ఆమెకు సులభంగా రాలేదు. ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. పోలీసు ఉద్యోగంలో చేరిన కొత్తలో తాను ఈ ఉద్యోగం చేయలేనని విదేశాలకు వెళ్లాలని భావిస్తున్న తరుణంలో సత్యసాయి బాబా సన్నిధిలో బందోబస్తు సందర్భంగా ఎస్‌పి చారుసిన్హా చైతన్య పరచటంతో పోలీసుగా కొనసాగారు. ఆమె స్ఫూర్తితోనే నేడు ఓ జవాబుదారి అధికారిగా మనన్ననలందుకుంటున్నారు. మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరనే విధంగా విధులు నిర్వహిస్తూ అవార్డులను అందుకుంటున్నారు. తాను ఎంతో మహోన్నతమైన పోలీసు ఉద్యోగి అయినా సామాజిక సేవ, కుటుంబ బాధ్యతలు, విధి నిర్వహణలో జవాబుదారి తనం, చేస్తున్న పనిలో క్రమశిక్షణ కలబోసిన అధికారి అంజూయాదవ్. పుట్టింది పౌరుషానికి మారుపేరు అయిన రాయలసీమలోని కడప జిల్లా నందిమండలం గ్రామంలో ఈమె నవంబర్ 9 1973లో జన్మించారు.

**అంజూయాదవ్ విద్యాభ్యాసం :** కడపజిల్లాలోని ఓమారు మూల పల్లెటూరు, ఆహ్లాదకర వాతావరణం, తండ్రి 50 ఎకరాల భూస్వామి, ఆయన పేరు ఓబ్బన్న, తల్లి అనంతమ్మ. సాధారణ గృహిణి. వీరికి 11 మంది సంతానం. ఐదుగురు చనిపోగా ఆరుగురి మాత్రమే మిగిలి ఉన్నారు. వారిలో ఐదవ సంతానం అంజూయాదవ్.

గ్రామానికి పెద్ద కూడా ఆయనే. కాబట్టి నిరుపేదల కష్ట సుఖాల్లోపాలు పంచుకుంటూ వడ్డీ వ్యాపారం చేసేవారు. ఒకసారి ఓ వ్యక్తికి వడ్డీకి సొమ్ములు ఇచ్చి ప్రామిసరి నోట్ రాయమనగా ఆ వ్యక్తి తాను అప్పు ఇచ్చినట్లు రాయించుకున్నాడు. దాంతో ఆయన నిరక్షరాస్యత ప్రమాదం అక్షరాల ప్రాధాన్యతను గుర్తించి తన బిడ్డలను ప్రయోజకులుగా చేయాలని నిర్ణయించారు. పౌరుషం గడ్డ మీద పుట్టిన పులిబిడ్డగా తన కుమార్తెను పోలీసు చేస్తే పదిమందికి సహాయం చేయవచ్చునని భావించి, చదివించారు. అంజూయాదవ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. ఇంటర్‌ను ఆంధ్రా మహిళా సభ హైదరాబాదులో సాగింది. డిగ్రీ బేగంపేటలోని మహిళా కళాశాలలో పూర్తి చేసారు. తన విద్యకు అన్న రామాంజేయులు ఎంతో ప్రోత్సమించారు.

**తండ్రి ఆశయాలను నెరవేర్చాలని..**

అంజూయాదవ్ చదువుకునే రోజుల్లోనే మంచి తెలివి తేటలు కల్గినదిగా ఉంటూ పాఠశాలలో ఫస్టుగా ఉండే వారు. తండ్రి ఆశయాలను నేరవేర్చాలనే పట్టుదలతో ఉద్యోగం కోసం అన్వేషించారు. ఆమెకు ఎల్ఐసి జూనియర్ అసిస్టెంట్‌గా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషన్ ఆఫీసర్‌గా, పోలీసుశాఖలో ఎస్ఐగా అవకాశాలు వచ్చాయి. అయితే తండ్రి ఆశయ సాధనకు ఆమె పోలీసు ఉద్యోగాన్ని ఎంచుకున్నారు. 1996లో పోలీసు శాఖలో అడుగుపెట్టారు.





1998వరకు అప్పాలో శిక్షణ పొందారు. మొదటిగా చిత్తూరు తాలుకాలో ఉద్యోగం వరించింది. అప్పట్లో అనంతపురంలోని పుట్టపర్తిలో బందోబస్తుకు వెళ్లిన ఆమె ఓ కేసుకు సంబంధించి మనస్థాపం చెంది. ఈ శాఖలో ఇమడలేమంటూ విదేశాలకు వెళ్ళటానికి వీసా తయారు చేసుకున్నారు. అయితే తన బాధను అప్పటి ఎయస్‌పి చారు సిన్హాతో తన బాధను పంచుకున్నారు. ఆమె నిరాశ నిస్ర్పృహలను తొలగిస్తూ చారుసిన్హా స్ఫూర్తితో కొనసాగారు. చదువుపై మక్కువ కల్గిన ఆమె ఎంఎలిట్, ఎంఎస్‌సి తిరుపతి లోని ఎస్‌వి యూనివర్సిటిలో డిస్టన్స్ ఎడ్యుకేషన్‌లో ఉద్యోగం చేస్తూనే పూర్తి చేసారు. తరువాత ఎంఎస్‌సి సైకాలజీ పూర్తి చేసుకుని పట్టాలు పొందారు.

**ఉద్యోగ గమనం ...**

అంజూయాదవ్ ఓ వైపు ఉద్యోగం చేసుకుంటూనే విద్యను అభ్యసించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పని చేస్తూనే పిజి కోర్సులు పూర్తి చేసుకున్నారు. తిరుపతిలో చంద్రబాబు నాయుడు బాంబ్ బ్లాస్టింగ్ సందర్భంగా ఎస్ఐగా ఉంటూ బాధ్యతా యుతంగా పని చేసి ప్రభుత్వంచే ప్రశంసలందుకున్నారు. చిత్తూరు రూరల్, పూతలపట్టు, పాకాల, తిరుపతి మహిళా పోలీసు స్టేషన్, చిత్తూరు మహిళా పోలీసు స్టేషన్, తిరుపతి వెస్ట్ పోలీసు స్టేషన్, సత్యవేడు, రేణిగుంటలో పని చేసారు. ఎక్కడ పని చేసిన 3 సంవత్సరాలు పూర్తిగా పని చేసారు. వెస్‌పోలీసు స్టేన్ నాలుగున్నర సంవత్సరా లపాటు పని చేస్తున్నప్పుడు సిఐగా ప్రమోషన్ పొందారు. 2022మే 26న శ్రీకాళహస్తి అర్బన్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇలా ఆమె తన ఉద్యోగంలో ముందుకు సాగుతున్నారు. ఎప్పుడో రావాల్సిన డివైయస్‌పి ప్రమోషన్ రాలేదు. అయితే ప్రమోషన్ల జాబితాలో ఆరవ స్థానంలో ఉంది.

**వైవాహిక జీవితం :....** 2003లో పాకాలలో పని చేస్తుండగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉన్న గంగాధర్‌యాదవ్‌తో వివాహం అయ్యింది. అంజూయాదవ్‌కు ఇద్దరు కుమారులు. ఒకరు డేహ్రాడూన్‌లోని చదువుతున్నాడు. హార్స్ రైడింగ్‌లో నైపుణ్యం సాధించారు. చిన్న కుమారుడు తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఆమె పని చేసిన ప్రతి చోట రివార్డులు అవార్డులు అందుకున్నారు. సుమారు 250 రివార్డులు, అవార్డులు అందుకున్నారు. శ్రీకాళహస్తి సిఐగా ఛాలెంజ్‌గా పని చేస్తున్నారు. ఆకతాయిల ఆట కట్టించటంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలో, ఆలయానికి వచ్చే భక్తుల భద్రత విషయంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. నేటి తల్లిదండ్రులకు యువతపట్ల చాలా అప్రమత్తంగా వ్యవహరించాలి. వారిని సన్మార్గంలో నడిపించాలి. ఏది ఏమైనా తాను శివయ్య సన్నిధిలోపని చేయడం ఎంతో అదృష్టమని ఆయన ఎంతకాలం ఇక్కడ తనకు అవకాశం ఇస్తే పనిచేస్తానని వివరించారు.

- రహంతుల్లా, చిత్తూరు రిపోర్టర్

## చెలి చిట్కా

లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటనప్పుడు దాని స్టౌవు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑



# దోసకాయ శనగపప్పు కూర

**కావసిన పదార్థాములు :**

దోసకాయ చిన్నకాయ., సనగపప్పు-1 కప్పు, పచ్చిమిర్చి-2, ఎండుమిర్చి-4, ఆవాలు-1/2 స్పూను జీలకర్ర కొద్దిగా, కరివేపాకు - కొద్దిగా నూనె - 2 స్పూన్లు

**తయారుచేయు విధానం :** దోసకాయలు చెక్కు తీసి ముక్కలు తరిగి, శనగపప్పు వేసి ఉడికించి ఉప్పు, కారం, వేసి ఉడికిన తరువాత దించాలి. బాణలిలో నూనె మరిగాక అవాలు, ఎండుమిర్చి, ముక్కలు మిగిలిన పోపు వేయించి దోసకాయ ముక్కలు, శనగపప్పు వేసి కూరను పొడి పొడిగా వేయించి దించాలి. ❑



# ఆకలి మందగించిందా..

మనలో చాలామంది పొద్దున్నే అల్పాహారం తీసుకోకుండా మధ్యాహ్నం ఒకేసారి భోజనం చేయడం పరిపాటి. ఇందుకు పని ఒత్తిడే కాక ఆకలి మందగించడం కూడా ఒక కారణం కానీ ఇది అలవాటుగా మారితే అనేక జబ్బులు దాడిచేయొచ్చు. కపాలభాతి ప్రాణాయామం చేసినట్టయితే ఎంచాక్క ఆకలేసి ఎప్పుడెప్పుడు తిందామా అనిపిస్తుంది. అంతేనా.. దాంతో ఇంకెన్ని లాభాలున్నాయో చూడండి.

**కపాలభాతి ఇలా చేయాలి...**

- పద్మాసనం, వజ్రాసనం లేదా సుఖాసనంలో కళ్లు మూసుకుని కూర్చోవాలి. వెన్నెముక తిన్నగా ఉండాలి.
- రెండుచేతులై మోకాళ్ల మీద ఉంచి శ్వాస దీర్ఘంగా, బలంగా తీసుకోవాలి. ఆ సమయంలో పొట్టమీద ఒత్తిడి కలిగిస్తూ నాభి వెన్నుభాగానికి తాకుతుందేమో అన్నట్టు లోనికి పంపాలి.
- బలంగా ఊపిరి విడుస్తూ, అంతే వేగంగా శ్వాస తీసుకోవాలి. మొదట ఒకటి రెండుసార్లు మీరలా ప్రయత్నించి చేస్తే ఆనక మీ ప్రమేయం లేకుండానే జరిగిపోతుంది. పొత్తికడుపును మీకు సాధ్యమైనంతగా లోనికి పంపిండి.
- 20 సార్లు శ్వాస తీసుకుని, వదలండం అయ్యాక కళ్లు తెరవకుండా సేదతీరుతూ శరీరంలో సంవేదనలు గుర్తించండి. అలా మూడు దఫాలుగా చేయండి. ఇది చేస్తున్నప్పుడు ధ్యాసంతా పొత్తికడుపు మీదే ఉంచండి.

**ప్రయోజనాలు....** , కొద్దినిమిషాలు దీర్ఘశ్వాస తీసుకోవడం వల్ల శరీరం సేదతీరుతుంది. మెదడులో అలజడులు, ఒత్తిళ్లు తగ్గుతాయి. నెమ్మదితనం అనుభూతికొస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నాడీవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. శారీరక, మానసిక దారుఢ్యం వస్తుంది. ఊపిరితిత్తులు బలపడతాయి. పొత్తికడుపు, ఉదరభాగంలోని అవయవాలు ఉత్తేజిత మౌతాయి. రక్తసరఫరా సాఫీగా ఉంటుంది. ముఖానికి కాంతి వస్తుంది. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. పొట్ట తగ్గుతుంది.



**ఎవరు చేయకూడదు...**

గుండెజబ్బులు ఉన్నవాళ్లు, స్టైంట్ వేయించుకున్నవాళ్లు, గర్భిణులు, హైపర్‌టెన్షన్‌తో బాదపడుతున్నవాళ్లు.. నడుంనొప్పి, వెన్నుపూస చెదరడం, పొత్తికడుపు శస్త్రచికిత్స హెర్నియా, మూర్ఛ వ్యాధి లాంటి సమస్యలున్నవాళ్లు ఇది చేయ కూడదు. రుతుక్రమ సమయంలోనూ కూడదు. ❑

# సానుభూతి నేర్పిస్తున్నారా..

బడిలోనో ఇంట్లోనో ఎవరికైనా దెబ్బ తగిలి బాధపడుతున్నా పిల్లలు పట్టనట్లుగా ఉన్నారంటే వారిలో సానుభూతి గుణం కరవైందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇతరుల కష్టాల్ని చూసి స్పందించే గుణాన్ని పిల్లలకు అలవాటు చేయాల్సిన బాధ్యత పెద్దవాళ్లదేనని సూచిస్తున్నారు.

రెండేళ్లలోపు బుజ్జాయిలు వారు కోరింది వెంటనే దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంటారు. ఆ సమయంలో తోబుట్టువులు లేదా తోటిపిల్లల భావోద్వేగాలు అర్థంకావు. వారికి కావాల్సింది దక్కాలనే అభిప్రాయంతోనే ఉంటారు. దానికోసం ఎదుటివారు దెబ్బలు తింటున్నా కూడా తమకు కావాల్సిన దాని గురించి పట్టుదలగా ఉంటారు. ఎదుటివారి గురించి ఆలోచించేటంతగా వారి మెదడు అభివృద్ధి కాదు. వయసు పెరిగేకొద్దీ పిల్లలకు ఒక్కొక్క విషయాన్నీ తెలియ చేయాల్సి బాధ్యత పెద్దవాళ్లదే. తోటివారి భావోద్వేగాలు, ఎదుటివారి వేదన వంటి వాటి గురించి కూడా ఆలోచించాలనే లక్షణాన్ని పిల్లలకు నేర్పించాలి.



**నైపుణ్యాల్లో..** చిన్నారులకు నేర్పించాల్సిన నైపుణ్యాల్లో అత్యంత ముఖ్యమైంది. శక్తివంతమైంది. సానుభూతి. ఇది వ్యక్తిగత జీవితంలో చుట్టుపక్కల వారిని అర్థం చేసుకోవడం నేర్పుతుంది. ఎదుటివారి మనసులోని భావాలను, వేదనను గుర్తించేలా చేస్తుంది. ఈ లక్షణం ఉన్న వారికి స్నేహితులెక్కువగా ఉంటారు. ఇటువంటి వారివల్ల ఎదుటివారికి ప్రయోజనాలెన్నో ఉంటాయి. అంతేకాదు, ఈ లక్షణం ఉన్నవారికి కఠినమైన సమస్యలకు పరిష్కారాన్ని చూపించగల నైపుణ్యం, ఎటువంటి వారితోనైనా కలిపి పనిచేయగలిగే సామర్థ్యం అలవడుతుంది. ఇతరుల గురించి సానుకూల ధోరణిలో ఆలోచించడం, వారి కష్టం తమదనుకొని తీర్చడం తెలుస్తుంది. దాతృత్వం అలవడుతుంది.

**బాల్యంలో...** పిల్లలు చిన్నచిన్న విషయాలకే డీలా పడుతుంటారు. దెబ్బలు తగిలినప్పుడు ఏడుస్తుంటారు. అటువంటప్పుడు వారిపై సానుభూతి చూపించి తిరిగి ఉత్సాహపరచడం వారికి సంతోషానిస్తుంది. కాసేపు ఓదారిస్తేనే చాలు. తిరిగి ఆటలో మునిగిపోతారు. అలాగే ఇతర పిల్లలనూ వారి ముందు దగ్గరకు తీసుకోవాలి. దాంతో ఎదుటి చిన్నారుల ముఖంలో సంతోషాన్ని పిల్లలు గుర్తిస్తారు. దానివల్ల వారెంత ఆనందంగా ఉన్నారో తెలుసుకుంటారు. ఈ స్వీయ అనుభవాన్ని ఇతరులపై చూపించడం మొదలుపెడతారు. ఇంటికొచ్చే అతిథులను మర్యాద పూర్వకంగా ఆహ్వానించడం నుంచి స్నేహితుల సమస్యలకు స్పందించి, వారికి సాయం చేయడం వరకూ ప్రతి చిన్న విషయాన్నీ తల్లిదండ్రులను చూసి పిల్లలు నేర్చుకోవడం మొదలుపెడతారు. ❑

# తులసికి ప్రత్యేక స్థానం



భారతీయ సంస్కృతిలో తులసికి ప్రత్యేకస్థానం ఉంది. హిందువులు తులసిని పరమ పవిత్రంగా భావిస్తారు. అంతేకాదు తులసి ఆరోగ్యప్రదాయని, చక్కని ఔషదం కూడానూ. ఇది ఎన్నో మొండి రోగాలను నయం చేస్తుంది. రోజూ కొన్ని ఆకులు నమిలి మింగితే వ్యాధుల దరిచేరవంటారు. మనవ శరీరంలో శ్లేష్మం పెరిగి శ్వాస ఆడక ప్రాణం పోతుంటే, తులసి తీర్థం తగిలి శ్లేష్మం విరిగి మనిషి బ్రతికిన సందరా్భలున్నాయని చెబుతారు. అందుకే మనిషి తుదిశ్వాస విడిచేటప్పుడు తులసి తీర్థం గొంతులో పోయడం ఆనవాయితీగా వస్తోంది. ఇంత పవిత్రమైనది కాబట్టి దేవాలయాలలో భగవంతుని తీర్థంగా భక్తులు స్వీకరిస్తారు. వృక్షాలనింటిలో తులసి చెట్టు అత్యంత పవిత్రమైంది. మన సమాజంలో గోవుకు ఎంత ప్రాధాన్యత ఉందో, తులసి చెట్టుకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ప్రతి ఇంటిలోనూ గోమాత ఉండకపోవచ్చు. కానీ, తులసికోటలేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. మహిళలు ఉదయం స్నానం చేసి, తులసి చెట్టును పూజిస్తేనేకాని మరేపని ముట్టుకునేవారు కారు. విష్ణుదేవునికి పూలమాలకంటే, తులసి మాలంటేనే ఇష్టమని చెబుతారు. పూలమాల లేకున్నా, తులసిమాల ఉంటే చాలు అంటారు. అందుకే తులసిదళం ఘనత సాటిలేనిది. దాని విలువ ఇంత అని నిర్ణయించడం సాధ్యం కాదు. పవిత్రంగా భావించి పూజించే తులసి చెట్టులో ఎన్నో ఔషద గుణాలు దాగి ఉన్నాయి. వైద్యపరంగా తులసి ఉపయోగం ఎన్నో విధాలుగా చెప్పబడింది. తులసిని ఎలా తీసుకున్నా శరీరం మీద, మనసుమీద మంచి ఫలితాలను చూపిస్తుంది. గొంతు, నరాలు, ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీలకు సంబంధించిన వ్యాధులలో తులసి మంచి ఫలితాలనిస్తుంది. రామతులసి, లక్ష్మితులసి, కృష్ణతులసి ఇలా పేర్లు వేరైనా అన్నీ తులసి మొక్కలలో ఒక రకమైన ఔషద గుణాలుంటాయని చెబుతారు. ఆరోగ్యపరంగా, ఆధ్యాత్మికంగా తులసి మనకు ఉపయోగపడుతుంది. తులసి ఆకులను వేడినీళ్లలో వేసి మరిగించి కొద్దిగా తేనెను కలిపి తాగడం వల్ల జీర్ణాశయం శుభ్రపడుతుంది. ప్రతిరోజు నాలుగు తులసి ఆకులు నమిలి మింగితే, మానసిక ఆందోళన తగ్గుతుంది. రాత్రి పడుకునే ముందు రాగి చెంబులో నాలుగు తులసి ఆకులను వేసి ఉదయం పడగడుపున తాగితే, కడుపులోని క్రిములు నశించి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పవిత్రమైన తులసి చెట్టు విలువను గ్రహించి, ప్రతి ఇంటిలో తులసి చెట్టును పెంచుకోవడం మంచిది.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# కోపానికి.. కాసేపు నడక

**కొంత మహిళాలు నిశ్శబ్దంగా తన పని చేసుకుంటే పోతారు. ఎవరైనా తనను చిన్నగా విమర్శించినా.. వెంటనే తీవ్రంగా ప్రతిస్పందిస్తారు. ఎప్పటికప్పుడు తనను తాను నియంత్రించుకోవాలని ప్రయత్నించినా.. సాధించలేకపోతోంది. దీనికి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు నిపుణులు.**

ఎదుటివారిపై కోపాన్ని ప్రదర్శించేముందు కొంతసేపు ఆలోచించాలి. మనసుకు నచ్చనిది లేదా చేయని తప్పును చేశారని ఏదో ఒకటి అవతలివారు విమర్శించినా కూడా వారికి సమాధానం చెప్పకముందు కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా ఉండటం మంచిది. అప్పుడే మనసు ఆలోచించడానికి సమయం తీసుకుంటుంది. ఆ క్షణంలో వచ్చే కోపం తీవ్రత తగ్గుతుంది. దాంతో అరిచే స్థాయి నుంచి మాట్లాడే స్థాయికి మెదడు సిద్ధపడుతుంది. లేదంటే నోటికి వచ్చిన మాట అతలివారిని అనేసి, ఆ తర్వాత మాటను వెనక్కి తీసుకోలేరు. ఆ పొరపాటును దిద్దుకోలేని పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. దీనికి బదులుగా కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా ఉండటమే మంచిది.

**నాలుగు అడుగులు..** శారీరక మానసిక ఒత్తిడివల్ల కూడా కొన్ని సందర్భాల్లో కోపం అదుపులో ఉండదు. దీనికి వ్యాయామం, యోగా వంటివి పరిష్కారాన్నిస్తాయి. మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. అమితంగా కోప్పడే గుణం నెమ్మదిగా తగ్గుతుంది. అలాగే మనసులోఅవతలివారిపై విపరీతమైన కోపం వచ్చినప్పుడు అక్కడి నుంచి దూరంగా వెళ్లి పది నిమిషాలు నడవడం మంచిదంటున్నారు నిపుణులు. లేదా మనసుకు నచ్చినదేదైనా చేయడానికి ప్రయత్నిస్తే చాలని చెబుతున్నారు. నిరంతరాయంగా పనిచేసినా.. మనసు అలసి అది కోపంగా మారే ప్రమాదం ఉంది. దీనికి చెక్ పెట్టాలంటే పని మధ్యలో కాసేపు విరామం తీసుకుంటే చాలు.

**పని ప్రదేశంలో....** చేసే పని సరైనది లేదా ఎదుటివారు అనడానికి సరిపోరు వంటి ఆలోచనలతో పనిచేసే చోట అవతలివారిపై కోపాన్ని ప్రదర్శిస్తే అది నష్టంగా మారే ప్రమాదం ఉంది. ఇటువంటి ఆలోచనాతీరు ఉంటే తక్షణమే మార్చుకోవాలి. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలో బృందానికి సహకరించడానికి కృషి చేయాలి. కోపాన్ని అదుపులో ఉంచుకొనే నైపుణ్యాన్ని పెంచుకోవాలి. అలాగే కోపం తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు పది వరకు అంకెలు లెక్కపెట్టడం మంచిది. మనసుకు నచ్చిన సంగీతం విన్నా కూడా కోపం అదుపులోకి వస్తుంది. ❑



